


# క్రీస్తు సిలువ శత్రువుల సాక్ష్యాలు

**సిలువ ధారియైన యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!**

## I. పిలాతు ఇచ్చిన సాక్ష్యం:-

**పిలాతు క్రీస్తుకు ఎలా శత్రువు?**

పిలాతు రోమీయుడు యేసు క్రీస్తు యూదుడు కాబట్టి రోమీయులు యూదులను శత్రువులుగా భావిస్తారు. ఈ వంశమే దేవునికి దైవసేవకులకి విరోధం.

1. యేసయ్యని నీతిమంతుడని ఒప్పుకొనెను : Matthew(మత్తయి సువార్త) 27:24 పిలాతు అల్లరి ఎక్కువగు చున్నదే గాని తనవలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసికొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను.
2. యేసయ్య మీద యూదులు మోపిన నేరములలో ఒకటైనను ఆయన యందు నాకు కనబడలేదు అనెను: Luke(లూకా సువార్త) 23:15 ప్రజలు తిరుగబడునట్లు చేయుచున్నాడని మీరీ మనుష్యుని నాయొద్దకు తెచ్చితిరే. ఇదిగో నేను మీ యెదుట ఇతనిని విమర్శింపగా మీరితని మీద మోపిన నేరములలో ఒక్కటైనను నాకు కనబడలేదు.
3. అతడు యేసయ్య యందు ఏ దోషము నాకు కనబడలేదని చెప్పెను: John(యోహాను సువార్త) 19:6 ప్రధాన యాజకులును బంట్రౌతులును ఆయనను చూచి సిలువవేయుము సిలువవేయుము అని కేకలువేయగా పిలాతు ఆయనయందు ఏ దోషమును నాకు కనబడలేదు గనుక మీరే ఆయనను తీసికొనిపోయి సిలువవేయుడని వారితో చెప్పెను.

## II. పిలాతు భార్య ఇచ్చిన సాక్ష్యం:-

**పిలాతు భార్య ఎలా సిలువకు శత్రువు అవుతుంది?**

ఈమె కూడా రోమీయురాలు, పైగా పిలాతు భార్య. ఏ భార్య అయిన భర్త మాటకే విలువ ఇస్తుంది. ఈమెకు కల వచ్చే దాక ఈమె యేసు క్రీస్తుకు శత్రువుగా ఉండి  ఉండొచ్చేమో? యేసు క్రీస్తును గురించి కలలో బాధపడిన తర్వాత సాక్ష్యం ఇచ్చింది.

1. యేసయ్యను నీతిమంతుడని నమ్మి, తన భర్త న్యాయపీఠము మీద ఉండగానే యేసయ్య గురించిన వర్తమానము పంపెను: Matthew(మత్తయి సువార్త) 27:19 అతడు న్యాయపీఠము మీద కూర్చుండి యున్నప్పుడు అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.




2. **యేసయ్య పొందబోయే అన్యాయపు తీర్పును బట్టి బాధపడింది**: Matthew(మత్తయి సువార్త) 27:19
   అతడు న్యాయపీఠము మీద కూర్చుండి యున్నప్పుడు **అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని** అతని యొద్దకు వర్తమానము పంపెను.

**III. కుడివైపున ఉన్న దొంగ లేదా రెండవ దొంగ ఇచ్చిన సాక్ష్యం:-**

**దొంగ సిలువకు ఎలా శత్రువు అవుతాడు?**

**నిందించాడు కనుక : మత్తయి 27:44 ఆయనతో కూడా సిలువ వేయబడిన బందిపోటు దొంగలును ఆలాగే ఆయనను నిందించిరి.**

**శిక్ష పడి ఉన్న స్థితిలో కూడా ఆయననతో నిన్ను నీవు రక్షించుకొని, మమ్ములను కూడా రక్షించమని నిందించాడు.**

1. **యేసయ్యలో ఏ తప్పిదము లేదని ఒప్పుకొనెను : Luke(లూకా సువార్త) 23:40,41,42** అయితే రెండవవాడు వానిని గద్దించి నీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము **గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని** చెప్పి. ఆయనను చూచి **యేసూ, నీవు నీ రాజ్యములోనికి(కొన్ని ప్రాచీన ప్రతులలో-నీ రాజ్యముతో అని పాఠాంతరము) వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను**
2. **తనకైతే ఆ శిక్ష న్యాయమే అని ఒప్పుకొనెను: Luke(లూకా సువార్త) 23:40,41,42** అయితే **రెండవవాడు** వానిని గద్దించినీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? **మనకైతే యిది న్యాయమే;** మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము **గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి.** ఆయనను చూచి **యేసూ, నీవు నీ రాజ్యములోనికి(కొన్ని ప్రాచీన ప్రతులలో-నీ రాజ్యముతో అని పాఠాంతరము) వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను**
3. **యేసయ్యకి ఒక రాజ్యము ఉందని నమ్మాడు: Luke(లూకా సువార్త) 23:40,41,42** అయితే రెండవవాడు వానిని గద్దించి నీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి. ఆయనను చూచి **యేసూ, నీవు నీ రాజ్యములోనికి(కొన్ని ప్రాచీన ప్రతులలో-నీ రాజ్యముతో అని పాఠాంతరము) వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను.**




4. **తనని కూడా, ఆ పరలోకరాజ్యములో జ్ఞాపకము చేసుకోమని యేసయ్యను అడిగెను:**

Luke(లూకా సువార్త) 23:40,41,42 అయితే రెండవవాడు వానిని గద్దించినీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి. ఆయనను చూచి యేసూ, నీవు నీ రాజ్యములోనికి(కొన్ని ప్రాచీన ప్రతులలో-నీ రాజ్యముతో అని పాఠాంతరము) వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను.

IV. **శతాధిపతి ఇచ్చిన సాక్ష్యం:-**

**శతాధిపతి క్రీస్తుకు ఎలా శత్రువు?**

**రోమా సైన్యాధికారిగా ఉండి క్రీస్తును క్రూరంగా సిలువ వేయించాడు.**

**తన బంటులు క్రీస్తును పిడిగుద్దులు గుద్ది ఉమ్మి వేసినా ఆపలేదు.**

**తలపై ముళ్లకిరీటము పెట్టినా, కొరడాలతో కొట్టినా అవన్నీ శతాధిపతి ఆధ్వర్యంలో, ఆధీనంలోనే జరిగాయి.**

1. **ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడని చెప్పెను:** Luke(లూకా సువార్త) 23:47 శతాధిపతి జరిగినది చూచి ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి దేవుని మహిమపరచెను.

క్రీస్తుకు అనేక మంది అనేక కారణములతో శత్రువులుగా తయారైయ్యారు. వారికి క్రీస్తు ఒక శత్రువుతో సమానం. కాని యేసు ప్రభువు శత్రువుల దగ్గర సైతం సాక్ష్యం సంపాదించి మనకు మాదిరి ఉంచారు. ఆయనను సిలువ వేసిన వారు, దూషించిన వారు, చివరకు పిలాతు భార్య, శతాధిపతి కుడా సాక్ష్యం ఇచ్చారు. అందుకే నేటికి క్రీస్తుకు విరోధంగా మాట్లాడిన వారు, బైబిల్ ను కాల్చిన వారు, క్రైస్తవులను హింసించినవారు క్రీస్తుకు సాక్ష్యులుగా మారుతున్నారు. పౌలు కూడా అలాంటి వాడే. నేను అలాంటి వాడినే. క్రీస్తు రాకడ పర్యంతం ఈ ప్రక్రియ దేవుని నామ మహిమార్ధం కొనసాగును గాక! ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!